Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 4 ] AMARAVATI, TUESDAY, 15th MARCH, 2022.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 15th March, 2022.

### L. A. Bill No. 4 of 2022

### A BIILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH VALUE ADDED TAX ACT, 2005.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy Third Year of the Republic of India as follows,-

1. (1) This Act may be called the Andhra Pradesh Value Added Tax (Amendment) Act, 2022. Short title and commencement,

(2) section 2 shall be deemed to have come into force on and from 19.12.2021.

2. In the Andhra Pradesh Value Added Tax Act, 2005, in Schedule VI, in the Table, for Item Nos.l-A,l-B, 1-C & 1-D the following shall be substituted, namely,- Amendment to Schedule VI.

Act No. 5 of 2005.



J-28/40

| Item No. | Description | Point of levy | Rate of Tax |
|---|---|---|---|
| 1-A | Indian Made Foreign Liquor (other than Beer, Wine and Ready to drink varieties) bottled and/or packed in India as per the provisions of Andhra Pradesh Excise Act, 1968, but excluding Toddy and Arrack | At the point of first sale in the State | |
| | Basic price (per case): | | |
| | (a) Up to Rs.400/- | | 50% |
| | (b) Above Rs.400/- up to Rs.1029/- | | 10% |
| | (c) Above Rs.1029/- up to Rs.1562/- | | 10% |
| | (d) Above Rs.1562 /- up to Rs.1657/- | | 10% |
| | (e) Above Rs.1657 /- up to Rs.1830/- | | 10% |
| | (f) Above Rs.1830 /- up to Rs.2500/- | | 10% |
| | (g) Above Rs.2500 /- up to Rs.3500/- | | 10% |
| | (h) Above Rs.3500 /- up to Rs.5000/- | | 10% |
| | (i) Above Rs.5000 /- | | 10% |
| 1-B | Beer bottled and/or packed in India as per the provisions of the Andhra Pradesh Excise Act, 1968 | At the point of first sale in the State | |
| | Basic price per case: | | |
| | (a) Rs.200 and below | | 40% |
| | (b) Above Rs.200 | | 40% |
| 1-C | (a) Wines | At the point of first sale in the State | 35% |
| | (b) Ready to drink varieties (RTD) | | 10% |
| 1-D | Foreign liquor bottled and / or packed outside India | At the point of first sale in the State | 60% |

"

## STATEMENT OF OBJECTS AND REASONS

The Andhra Pradesh Value Added Tax Act, 2005 (Act No.5 of 2005) was introduced in the state with effect from 01.04.2005 providing for levy and collection of tax on intra state sales and purchases of Goods. After introduction of Andhra Pradesh Goods and Services Tax Act,2017 (Act No. 16 of 2017) with effect from 01.07.2017, all the Goods except five petroleum products namely Crude Oil, Petrol, Diesel, Natural Gas and Aviation Turbine Fuel (ATF) and Liquor for human consumption were subsumed in GST. The state continues to levy taxes on the non-GST Goods specified above.

Under the Andhra Pradesh Value Added Tax Act, 2005 Liquor for human consumption is taxed presently at the rates ranging from 35% to 60% under Schedule VI of the Act. In order to rationalise the MRPs of liquor in the state so as to sustain the objectives of the avowed policy of the Government to reduce the consumption levels of liquor in the state while strictly controlling cross border smuggling of liquor into the state and to eliminate illicit distillation, Government have decided to rationalise the rates of VAT, Special Margin and Additional Excise Duty.

Accordingly, the Government, in exercise of the powers conferred under Section 79(1) of the APVAT Act, 2005 have issued orders in G.O.Ms.No.364, Revenue (CT-II) Department, Dated. 18.12.2021 notifying the rationalised rates of tax on all alcoholic beverages with effect from 19.12.2021.

Sub-section (2) of section 79 of the APVAT Act, 2005 mandates introduction of a Bill in the State Legislature for replacing the notifications issued under sub section (1) during the sessions immediately following the date of issue of notification.

The Bill seeks to give effect to the notification mentioned above.

**BUGGANA RAJENDRANATH**
Minister for Finance & Planning,
Commercial Taxes and Legislative Affairs.

## FINANCIAL MEMORANDUM

The Bill seeks to reduce the VAT rates on Alcoholic Beverages as part of liquor policy of the Government. The reduction in the tax rates results in tax revenue loss of Rs.5000 cr per annum approximately.

**BUGGANA RAJENDRANATH**
Minister for Finance & Planning,
Commercial Taxes and Legislative Affairs.

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2022, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under Article 200 of the Constitution of India.

**BUGGANA RAJENDRANATH**
Minister for Finance & Planning,
Commercial Taxes and Legislative Affairs.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

**ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2022, మార్చి నెల, 15వ తేదీన ప్రవేశపెట్టబడినది.**

## 2022లోని 4వ శాసనసభ బిల్లు

ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు డెబ్బై మూడవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (సవరణ) చట్టము, 2022 అని పేర్కొనవచ్చును.

(2) 2వ పరిచ్ఛేదము 19-12-2021వ తేదీన మరియు అట్టి తేదీ నుండి అమలులోనికి వచ్చినట్లుగా భావించబడవలెను.

అనుసూచి-VIకు సవరణ. 2005లోని 5వ చట్టమునకు సవరణ.

2. ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005లోని అనుసూచి-VIలోని పట్టికలో అయిటము నెం.1-ఏ, 1-బీ, 1-సీ మరియు 1-డీలకు బదులుగా ఈ క్రింది వాటిని ఉంచవలెను, అవేవనగా,-

| అయిటము సంఖ్య | వివరము | లెవీపాయింటు | పన్నురేటు |
|---|---|---|---|
| 1-ఏ | కల్లు మరియు సారాయిని మినహాయించి, ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ చట్టము, 1968లోని నిబంధనల ప్రకారము భారతదేశములో సీసాలలో నింపిన మరియు/లేక ప్యాక్ చేయబడిన భారతదేశములో తయారయిన విదేశీ మద్యము (బీరు, వైను మరియు త్రాగుటకు సిద్ధముగానున్న రకములు కాకుండా) | రాష్ట్రములో మొదటి అమ్మకపు పాయింటు వద్ద | |
| | అసలు ధర (కేసు ఒక్కింటికి) : | | |
| | (ఎ) రూ.400/-ల వరకు | | 50 శాతం |
| | (బి) రూ.400/-లకు పైబడి రూ.1,029/-ల వరకు | | 10 శాతం |
| | (సి) రూ.1029/-లకు పైబడి రూ.1,562/-ల వరకు | | 10 శాతం |
| | (డి) రూ.1562/-లకు పైబడి రూ.1,657/-ల వరకు | | 10 శాతం |
| | (ఇ) రూ.1,657/-లకు పైబడి రూ.1,830/-ల వరకు | | 10 శాతం |
| | (ఎఫ్) రూ.1,830/-లకు పైబడి రూ.2,500/-ల వరకు | | 10 శాతం |
| | (జి) రూ.2,500/-లకు పైబడి రూ.3,500/-ల వరకు | | 10 శాతం |
| | (హెచ్) రూ.3,500/-లకు పైబడి రూ.5,000/-ల వరకు | | 10 శాతం |
| | (ఐ) రూ.5,000/-లకు పైబడి | | 10 శాతం |

| అయిటము సంఖ్య | వివరము | లెవీపాయింటు | పన్నురేటు |
|---|---|---|---|
| 1-బీ | ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ చట్టము, 1968లోని నిబంధనల ప్రకారం భారతదేశములో సీసాలలో నింపిన మరియు/లేక ప్యాక్ చేయబడిన బీరు | రాష్ట్రములో మొదటి అమ్మకపు పాయింటు వద్ద | |
| | అసలు ధర కేసు ఒక్కింటికి: | | |
| | (ఏ) రూ.200/-లు మరియు అంతకంటె తక్కువ | | 40 శాతం |
| | (బి) రూ.200/-లకు పైబడి | | 40 శాతం |
| 1-సీ | (ఏ) వైన్‌లు | రాష్ట్రములో మొదటి అమ్మకపు పాయింటు వద్ద | 35 శాతం |
| | (బి) త్రాగుటకు సిద్ధముగా ఉన్న రకములు (ఆర్‌టిడి) | | 10 శాతం |
| 1-డీ | భారతదేశము వెలుపల సీసాలలో నింపిన మరియు /లేక ప్యాక్ చేయబడిన విదేశీ మద్యము | రాష్ట్రములో మొదటి అమ్మకపు పాయింటు వద్ద | 60 శాతము |

## ఉద్దేశాలు – కారణాలు

రాష్ట్రము లోపల వస్తువుల అమ్మకములు మరియు కొనుగోళ్ళపై పన్నును విధించుటకు మరియు వసూలు చేయుటకు వీలు కల్పిస్తూ 1.4.2005 నుండి రాష్ట్రములో ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005 (2005లోని 5వ చట్టము)ను ప్రవేశపెట్టడం జరిగింది. 1.7.2017 నుండి ఆంధ్రప్రదేశ్ వస్తువులు మరియు సేవల పన్ను చట్టము, 2017 (2017లోని 16వ చట్టము)ను ప్రవేశపెట్టిన తరువాత ఐదు పెట్రోలియం ఉత్పత్తులు అనగా ముడిచమురు, పెట్రోల్, డీజిల్, సహజవాయువు మరియు ఏవియేషన్ టర్బైన్ ఇంధనం (ఏటిఎఫ్) మరియు మానవ వినియోగ మద్యము మినహా అన్ని వస్తువులను జిఎస్‌టిలో చేర్చడం జరిగింది. పైన నిర్ధిష్టపరిచిన జిఎస్‌టి వస్తువులు కాని వాటిపై పన్నుల విధింపును రాష్ట్రం కొనసాగిస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005 క్రింద ప్రస్తుతం, చట్టములోని అనుసూచి–VI క్రింద 35 శాతం నుండి 60 శాతం వరకు గల పరిధిలోని రేట్ల వద్ద మానవ వినియోగ మద్యముపై పన్నును విధించడం జరుగుతున్నది. రాష్ట్రంలో మద్యం ఎంఆర్‌పిలను హేతుబద్ధీకరించే క్రమంలో, రాష్ట్రంలో మద్యం వినియోగ స్థాయిలను తగ్గించాలనే ప్రభుత్వము యొక్క విస్పష్టమయిన విధాన లక్ష్యాలను అంగీకరించే విధంగా చేయడానికిగాను రాష్ట్రంలోనికి మద్యం సీమాంతర దొంగ రవాణాను ఖచ్చితంగా నియంత్రించడానికి మరియు మద్యం అక్రమ తయారీని నిర్మూలించడానికి వ్యాట్ ప్రత్యేక మార్జిన్ మరియు అదనపు ఎక్సైజ్ సుంకం రేట్లను హేతుబద్ధీకరించాలని ప్రభుత్వము నిర్ణయించినది.

ఆ ప్రకారంగా, ఏపి వ్యాట్ చట్టము, 2005లోని 79(1) పరిచ్ఛేదము క్రింద ప్రదత్తము చేయబడిన అధికారములను పురస్కరించుకొని 19-12-2021వ తేదీ నుండి అమలులోకి వచ్చే విధంగా అన్ని ఆల్కహాల్ పానీయములపై హేతుబద్ధీకరించిన పన్ను రేట్లను అధిసూచిస్తూ 18-12-2021వ తేదీగల రెవెన్యూ (సిటి-II) శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.364లో ప్రభుత్వము ఆదేశాలు జారీచేసింది.

అధిసూచన జారీ తేదీకి తరువాత వచ్చు సమావేశములలో, ఉప-పరిచ్ఛేదము (1) క్రింద జారీచేసిన అధిసూచనల స్థానే రాష్ట్ర శాసనమండలిలో బిల్లును ప్రవేశపెట్టుటకు ఏపి వ్యాట్ చట్టము, 2005లోని 79వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) ఆదేశిస్తున్నది.

ఈ బిల్లు పైన పేర్కొన్న అధిసూచనను అమలుచేయుటకు ఉద్దేశిస్తున్నది.

బుగ్గన రాజేంద్రనాథ్
ఆర్థిక, ప్రణాళిక మరియు
శాసనసభ వ్యవహారాలు మరియు
వాణిజ్య పన్నుల శాఖ మంత్రి.

## ఆర్థిక వివరణ

ఈ బిల్లు, ప్రభుత్వము యొక్క లిక్కర్ పాలసీలో భాగముగా ఆల్కాహాల్ బెవరేజస్‌పై వ్యాట్ రేట్లను తగ్గించడానికి ఉద్దేశిస్తున్నది. పన్ను రేట్లను తగ్గించిన కారణంగా ఒక సంవత్సరానికి దాదాపు రూ.5000 కోట్ల పన్ను రాబడి కోల్పోవడమవుతున్నది.

బుగ్గన రాజేంద్రనాథ్
ఆర్థిక, ప్రణాళిక మరియు
శాసనసభ వ్యవహారాలు మరియు
వాణిజ్య పన్నుల శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (సవరణ) బిల్లు, 2022ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

బుగ్గన రాజేంద్రనాథ్
ఆర్థిక, ప్రణాళిక మరియు
శాసనసభ వ్యవహారాలు మరియు
వాణిజ్య పన్నుల శాఖ మంత్రి.

పి. బాలకృష్ణమాచార్యులు,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.